
టైమ్స్
E-Magazine from T-SAT NETWORK
సెప్టెంబర్ 2025
Vol. VII, Issue 43



# September 23
# International Day of Sign Languages





















టి-సాట్ అందిస్తున్న
ఉద్యోగ సమాచారంతో..

టి-సాట్ గతవారం ప్రసార విశేషాలు మళ్ళీ
మీ టి-సాట్ టైమ్స్ ఈ-మ్యాగజైన్‌లో...

టైమ్స్
E-Magazine from T-SAT NETWORK



TSAT.TV
SEPTEMBER 2025
Vol. VII, Issue 43
http:softnet.telangana.gov.in

## ఇ-మ్యాగజైన్



భావ వ్యక్తీకరణకు ఉపయోగపడే మాధ్యమం "భాష". లిఖితం, సంజ్ఞలు, సంకేతాల రూపంలో ఉన్నప్పటికీ ఎక్కువగా మాట్లాడే విధానంలో ప్రాచుర్యం పొందింది. ప్రక్రియ ఏదైనా మానవుల మధ్య పరస్పర సంబంధాలను పెంపొందించడం ప్రధానం. అలాంటి వాటిల్లో ఒకటి పురాతనమైన "సంజ్ఞా భాష". చేతులు, ముఖ కవళికలు, శరీర కదిలికలను ప్రదర్శిస్తూ, బదిరులు ఒకరితో ఒకరు సంభాషించడానికి ఉపయోగపడే దృశ్య భాష. సమాజంలో చులకనగా చూపబడుతున్న బధిరులకు సమానత్వం, గౌరవం, భాగస్వామ్యాన్ని కల్పించే సైన్ లాంగ్వేజ్ వారి హక్కుల పోరాటంలో కీలకమైనది. ఈ నేపథ్యంలో వారి పట్ల ఉండే వివక్షతను తొలగించడానికి అంతర్జాతీయ సంకేత భాష దినోత్సవాన్ని ప్రతీ యేటా సెప్టెంబర్ 23న జరుపుకుంటున్నాం. ప్రపంచవ్యాప్తంగా 70 మిలియన్ల బధిరులకు ప్రాతినిధ్యం వహిస్తున్న 135 జాతీయ సంఘాల సమాఖ్య 1951 సెప్టెంబర్ 23న ఏర్పడింది. బదిరుల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించేందుకు ప్రతీ సంవత్సరం సెప్టెంబరు 23 నుండి 29 వరకు సంకేత భాషల వారోత్సవాలూ జరుపుకుంటాం. "సంజ్ఞా భాషా హక్కులు లేకుండ మానవ హక్కులు లేవు" అనే ఈ సంవత్సరం థీమ్ దిశగా విద్య, నైపుణ్యాభివృద్ధి, సాధికారత, బదిరుల సర్వతోముఖాభివృద్ధికి ప్రపంచ దేశాలు కృషి చేస్తాయని ఆశిద్దాం

*బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి*
*సీఈవో టి-సాట్*


- మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్: అభ్యర్థులకు అవగాహన కార్యక్రమం
- మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ: ఇసిసిఇ డే ప్రణాళిక
- ప్రపంచ పర్యాటక దినోత్సవం: టి–సాట్ ప్రత్యేక కార్యక్రమం
- అజీమ్ ప్రేమ్‌జీ ఫౌండేషన్ స్కాలర్షిప్ పై అవగాహన
- జిజ్ఞాస ఉంటే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చు: మారం పవిత్ర
- ఇండియన్ యాక్ట్స్: సివిల్ లిటిగేషన్ – సమగ్ర అవగాహన
- సాగుచట్టాలు: సాదాబైనామాల క్రమబద్దీకరణ ప్రక్రియలు
- పోటీ పరీక్షలన్నింటికీ సరిపోయేలా టి–సాట్ అవగాహన తరగతులు
- రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్ గ్రూప్–డి పరీక్షలపై టి–సాట్ గైడెన్స్ క్లాసులు
- ఐబిపిఎస్: బ్యాంక్ క్లరికల్ పరీక్షలపై టి–సాట్ శిక్షణా పాఠాలు
- దేశవ్యాప్త సంస్థలు ప్రకటించిన ఉద్యోగాల నోటిఫికేషన్లు
- ఆరోగ్యమిత్ర: పిల్లల్లో వచ్చే దంత వ్యాధులకు చికిత్సలు–నివారణ
- టి–సాట్ ప్రసారం చేస్తున్న వచ్చే వారం ప్రత్యక్ష, ప్రత్యేక కార్యక్రమాలు


### మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్: టి–సాట్ ప్రత్యక్ష కార్యక్రమం



మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ పరీక్ష పై టి–సాట్ ప్రత్యేక శ్రద్ధ వహించి గత మూడు సంవత్సరాలుగా అవగాహన తరగతులను ప్రసారం చేస్తూ విద్యార్థుల పురోగతికి తోడ్పడుతున్నదని నల్గొండ జెబిఎస్ ప్రభుత్వ పాఠశాల హెడ్మాస్టార్ పి. సురేష్ కుమార్ అన్నారు. ఈ సంవత్సరం నిర్వహిస్తున్న "ఎన్ఎమ్ఎమ్ఎస్" పోటీ పరీక్షకు సంబంధించి అవగాహన కల్పించేందుకు టి–సాట్ ప్రత్యక్ష కార్యక్రమాన్ని ప్రసారం చేసిందని అన్నారు. ముఖ్యంగా టి–సాట్ ప్రసారం చేస్తున్న ఎన్ఎమ్ఎమ్ఎస్ అవగాహన కార్యక్రమాలను పాఠశాలల్లో పిల్లలకు చూపించాలని, స్కాలర్షిప్ పొందేలా టీచర్స్ ప్రోత్సహించాలని అన్నారు. నిర్మల్, జెడ్పీఎస్సెస్ పాఠశాల స్కూల్ అసిస్టెంట్ కుర్ర శేఖర్ మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడి ఉన్న విద్యార్థులను ప్రోత్సహించేలా ఎన్ఎమ్ఎమ్ఎస్ ను తీర్చిదిద్దారని అన్నారు. ఆరుట్ల, జెడ్పీఎస్సెస్ హెడ్మాస్టర్ గిరిధర్ గౌడ్ మాట్లాడుతూ మ్యాథమేటిక్స్, ఫిజికల్ సైన్స్, బయోసైన్స్, సోషల్ స్టడీస్ టీచర్స్ అందరూ ఎన్ఎమ్ఎమ్ఎస్ పోటీ పరీక్షకు సన్నద్ధమవుతున్న విద్యార్థులకు దరఖాస్తు చేసుకునేలా తమ సహాయసహకారాలను అందించాలని కోరారు.

### GENREAL STUDIES

జనరల్ స్టడీస్ ఫర్ ఆల్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్ శీర్షికన అన్ని పోటీ పరీక్షలకు సరిపోయేలా అవగాహన తరగతులను రూపొందించి టి–సాట్ ప్రసారం చేస్తున్న సంగతి తెలిసిందే.

Continued on page 05

### RRB GROUP - D

రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్ ఆధ్వర్యంలో జరుగుతున్న గ్రూప్–డి పోస్టులకు నోటిఫికేషన్ విడుదలైన నాటి నుంచి టి–సాట్ శిక్షణా తరగతులను ప్రసారం చేస్తున్నది. నిపుణ, విద్య

Continued on page 07

### AROGYAMITHRA

ఆధునిక కాలంలో ఉన్న ఆరోగ్య అలవాట్ల కారణంగా చిన్న పిల్లల్లో దంత సమస్యలు రోజురోజుకు పెరుగుతున్నాయని సీనియర్ కన్సల్టెంట్ డెంటిస్ట్ డా. శ్రీనివాస్ నామినేని

Continued on page 11

### MANOMITHRA

ఒత్తిడిని అధిగమించేలా, నియంత్రణ చేసుకునేలా, మానసిక ఒత్తిడికి లోనుకాకుండా అభ్యసన అనేది ఉండాలని క్లినికల్ సైకాలజిస్ట్, డా. సి. వెంకట సుబ్బయ్య అన్నారు. మనోమిత్ర

Continued on page 11

### RAITHUMITHRA

యాసంగి పంటలలో విత్తన శుద్ధి చేసే పద్ధతులు, విత్తనాల ఎంపిక గురించి ఈ వారం రైతుమిత్ర కార్యక్రమంలో వ్యవసాయ నిపుణులు డా. యం. శంకర్ తెలియజేశారు.

Continued on page 12

SUBSCRIBE NOW

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

## మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ: ఇసిసిఇ కార్యకలాపాలు



ఇసిసిఇ కార్యకలాపాలను బలోపేతం చేయడానికి తగిన ప్రణాళికలతో పాటు ఇంతవరకు జరిగిన కార్యక్రమాలలో ఉన్న లోటుపాట్లను సమీక్షించుకుంటూ అందరి సమన్వయంతో ఎలా ముందుకు తీసుకువెళ్ళాలో తెలియజేసేందుకు ఉద్దేశించినదే ఇసిసిఇ యాక్టవిటీస్ కార్యక్రమమని మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ కన్సల్టెంట్, వి. శివాల్కర్ రెడ్డి అన్నారు. టి-సాట్ వేదికగా జరిగిన కార్యక్రమంలో ఆ శాఖ విస్తరణాధికారి బి. కరుణ శ్రీ మాట్లాడుతూ ప్రతీనెల నాల్గవ శనివారం ఇసిసిఇ డే ను జరుపుకుంటున్నామని అన్నారు. ఇందులో గడచిన నెలలో సూచించిన ప్రకారం పిల్లలతో తల్లిదండ్రులు చేయించిన కృత్యాలు, ప్రస్థుత నెలలో నేర్చుకున్న విషయాలను ప్రదర్శించడం, వారిచేత కృత్యాలను చేయించడం వంటివి ఉంటాయని అన్నారు. రిలయన్స్ ఫౌండేషన్ సంస్థ నుండి వచ్చిన సాయి మద్దిరాల మాట్లాడుతూ పిల్లలకు కథలు చెప్పడం వలన వినాలనే కుతూహలం, మాట్లాడాలనే ఆశక్తి పెంపొందుతాయని అన్నారు.

## చరిత్రలో ఈ రోజు-సెప్టెంబర్22

- ప్రపంచ రోజ్ డే (క్యాన్సర్ రోగులకు)
- ప్రపంచ కారు రహిత రోజు
- స్వాంతంత్ర్య సమరయోధుడు, రచయిత, కళాకారుడు మరియు నాటక కర్త అడివి బాపిరాజు మరణం – 1952
- భారత మాజీ టెస్ట్ క్రికెట్ కెప్టెన్ మన్సూర్ అలీ ఖాన్ పటౌడి మరణం – 2011
- ఆంగ్ల రసాయన శాస్త్రవేత్త మరియు భౌతిక శాస్త్రవేత్త మైకేల్ ఫెరడే జననం – 1791


## ప్రపంచ పర్యాటక దినోత్సవం: టి-సాట్ ప్రత్యేక కార్యక్రమం



పర్యాటక రంగ పరిశ్రమ ఆయా దేశాల ఆర్ధిక వ్యవస్థలను శాసిస్తున్నాయని ఎమ్.జి యూనివర్సిటీ బిజినెస్ మేనేజ్మెంట్ హెడ్ డా. సబీనా రేచల్ హెరాల్డ్ అన్నారు. ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని టి-సాట్ ప్రసారం చేసిన ప్రత్యక్ష కార్యక్రమంలో పాల్గొన్న సబీనా మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి పర్యాటక రంగం ఆర్గనైజేషన్ వారు ప్రతీ సంవత్సరం సెప్టెంబర్ 27న ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఈ సంవత్సరం "పర్యాటకం మరియు స్థిరమైన పరిణామం" అనే ధ్యేయంతో ముందుకు వెళ్తున్నామని అన్నారు. ఎమ్.జి యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. స్వేతా సూరం మాట్లాడుతూ పర్యాటకం పై అవగాహన కల్పించేందుకు పర్యాటక దినోత్సవాన్ని 1980 నుంచి జరుపుకుంటున్నామని అన్నారు. అలాగే ప్రతీ సంవత్సరం జనవరి 25న జాతీయ పర్యాటక దినోత్సవాన్ని జరుపుకుంటామని పేర్కొన్నారు. మన వద్ద ఉన్న వనరులను ఉపయోగించుకుంటూ భావితరాలకు మార్గదర్శకంగా నిలవాలని ఈ సంవత్సరం థీమ్ ఉద్దేశ్యమని అన్నారు.

"చెడుగా ఆలోచించే గుణమే సగం సమస్యలకు కారణం" – రవీంద్రనాథ్ ఠాగూర్

## అజీమ్ ప్రేమ్‌జీ ఫౌండేషన్ స్కాలర్‌షిప్ పై అవగాహన




ఆడపిల్లలు చదువులో వెనకబడటానికి పేదరికం, అవగాహన లేకపోవడం కారణాలని తెలంగాణ ఉన్నత విద్యా మండలి అధ్యక్షులు వి. బాలకిష్టా రెడ్డి అన్నారు. టి-సాట్ వేదికగా జరిగిన అజీమ్ ప్రేమ్‌జీ స్కాలర్షిప్ కార్యక్రమంలో బాలకిష్టా రెడ్డి మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం రూ. 30,000 చొప్పున ఆడపిల్లల విద్యాభివృద్ధికి ఆర్థిక సహాయాన్ని ఫౌండేషన్ అందిస్తూ ఉండటం అభినందనీయమని అన్నారు. స్టేట్ హెడ్ ఎమ్. శ్రీనివాస రావు మాట్లాడుతూ భారతదేశంలో మానవ వనరుల అభివృద్ధి కోసం అజీమ్ ప్రేమ్‌జీ ఫౌండేషన్ ను స్థాపించడం జరిగిందని అన్నారు. ఆడపిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలనేది ఫౌండేషన్ ఉద్దేశమని, ప్రస్తుతం ఏడు రాష్ట్రాలకు ఫౌండేషన్ సేవలు విస్తరించడం జరిగిందని పేర్కొన్నారు. ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ టి. కిష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి, ఇంటర్మీడియెట్ చదివిన ఆడపిల్లలు తమ డిగ్రీ విద్యను ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో ఎక్కడ చదువుకోవాలన్నా ఆజీమ్ ప్రేమ్‌జీ ఫౌండేషన్ తరఫున స్కాలర్షిప్ ఇస్తామని అన్నారు. అయితే వెబ్సైట్ ద్వారానే దరఖాస్తు చేసుకోవాలని విద్యార్థిణులను కోరారు.

## చరిత్రలో ఈ రోజు-సెప్టెంబర్ 23

- సౌదీ అరేబియా జాతీయ దినోత్సవం
- ఈమని శంకరశాస్త్రి పుట్టినరోజు (కర్ణాటక సంగీతం యొక్క వీణా ప్లేయర్) – 1922
- ప్రసిద్ధ రంగస్థల నటుడు స్థానం నరసింహారావు జననం – 1902
- జోహాన్ గాలే నెప్ట్యూన్ గ్రహాన్ని కనుగొన్నాడు - 1846
- ఆనంద మోహన్ బోస్ (సామాజిక సంస్కర్త) జననం – 1847
- భారతదేశ ప్రముఖ క్రికెట్ క్రీడాకారుడు అంబటి రాయుడు పుట్టినరోజు – 1985
- జయ చమరాజా వాడియార్ (మైసూర్ 25 వ మహారాజా) మరణం - 1974

## జిజ్ఞాస ఉంటే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చు: మారం పవిత్ర




మనలో తెలుసుకోవాలనే జిజ్ఞాస ఉంటే ఉన్నత శిఖరాలు అందుకోవచ్చని జాతీయ ఉత్తమ ఉపాధ్యాయిని అవార్డు గ్రహీత బయోసైన్స్ టీచర్ మారం పవిత్ర అన్నారు. వివిధ స్థాయిల్లో విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందించడానికి తాను చేసిన కృషే అవార్డు రావడానికి ముఖ్య కారణమని పేర్కొన్నారు. అప్పటివరకు చేసిన పనికి తగిన గుర్తింపు లభించడం ఎవరికైన సంతోషమేనని, అలా తాను 2025 సంవత్సరానికి గాను జాతీయ ఉత్తమ ఉపాధ్యాయిని అవార్డు అందుకోవడం అందమైన జ్ఞాపకమని అన్నారు. కేంద్ర విద్య మంత్రిత్వ శాఖ పోర్టల్ లో దరఖాస్తు చేసుకొన్నవివిధ స్థాయిల్లో జరిగే అర్హత ప్రక్రియల ద్వారా జాతీయ అవార్డుకు ఉపాధ్యాయులను ఎన్నిక చేస్తారని, అలా ఈ సంవత్సరం జాతీయ స్థాయిలో 45మంది ఉత్తమ టీచర్స్ ఎన్నికయ్యారని అన్నారు. వ్యవసాయ రంగం నుండి వచ్చిన తనకు చిన్నప్పుడే పెళ్ళయిందని, భర్త సహకారంతో ఉన్నత చదువులు చదవగలిగానని పేర్కొన్నారు మారం పవిత్ర.

"ఒప్పుకొనే ధైర్యముంటే, తప్పులు ఎప్పుడూ క్షమించదగినవే" – బ్రూస్‌లీ

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

# చరిత్రలో ఈ రోజు - సెప్టెంబర్ 24

- నందూరి ప్రసాద రావు (కమ్యూనిస్ట్ నాయకుడు) జయంతి – 1912
- అక్షర్ధామ్ ఆలయ దాడి – 2002
- భారత మాజీ క్రికెటర్ మొహిందర్ అమర్‌నాథ్ పుట్టినరోజు – 1950
- కొరటాల సత్యనారాయణ (కమ్యూనిస్ట్ నాయకుడు) జయంతి – 1923




## ఇండియన్ యాక్ట్స్: సివిల్ లిటిగేషన్ – సమగ్ర అవగాహన

ఇండియన్ యాక్ట్స్ పై అవగాహన కల్పించేందుకు టి-సాట్ ప్రత్యేక కార్యక్రమాలను ప్రసారం చేస్తోంది. ఇవి సెప్టెంబరు 22 నుండి అక్టోబర్ 14 వరకు నిపుణ ఛానల్ లో మధ్యాహ్నం 01:00 – 01:30 వరకు, విద్య ఛానల్ లో సాయంత్రం 06:30 – 07:00 వరకు ప్రసారమవుతాయి. గతవారం కార్యక్రమాలలో సివిల్ లిటిగేషన్స్ పై విహంగావలోకనం, అందులో ఉండే దశలు, ఎన్ని అంశాలుంటాయి, ఎన్ని ప్రక్రియలున్నాయి మొదలైన విషయాలను న్యాయ నిపుణులు సమగ్రంగా వివరించారు. పునఃసమీక్షించడానికి టి-సాట్ యాప్ లలో నిక్షిప్తం చేసిన కార్యక్రమాలను ఔత్సాహికులు వీక్షించగలరు.

## CIVIL LITIGATION

| |
|---|
| Indian Acts : Civil Litigation : The Overview (Part-1) \| T-SAT |
| Indian Acts : Civil Litigation : The Overview (Part-2) \| T-SAT |
| Indian Acts : Civil Litigation : Stages (Part-1) \| T-SAT |
| Indian Acts : Civil Litigation : Stages (Part-2) \| T-SAT |
| Indian Acts : Civil Litigation : Components (Part-1) \| T-SAT |
| Indian Acts : Civil Litigation : Components (Part-2) \| T-SAT |


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## సాగుచట్టాలు: సాదాబైనామాల క్రమబద్దీకరణ ప్రక్రియలు





వంద రూపాయల పైన విలువున్న ఏ స్థిరాస్థి కొనుగోలు చేసినా దానికి రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలని అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు ఎమ్. సునీల్ అన్నారు. సాగుచట్టాలు కార్యక్రమంలో సాదాబైనామాల క్రమబద్దీకరణ ప్రక్రియలు అనే అంశంపై సునీల్ మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ కాని భూముల క్రయ విక్రయాలను సాదా బైనామా అంటామన్నారు. సాదా అంటే తెల్లకాగితం, బైనామా అంటే లావాదేవీ అని పేర్కొన్నారు. 1989 నుండి సాదాబైనామాల ద్వారా కొన్న భూములకు పట్టాలిప్పించే అవకాశం కల్పించినా కూడా 2020 నాటికి ఇంకా పది లక్షల దరఖాస్తులు రావడం గమనించాలని అన్నారు. 1971లో వచ్చిన ఆర్వోఆర్ చట్టానికి సవరణ చేసి సెక్షన్ 5A అండ్ 5B ను చేర్చి దాని ప్రకారం సాదాబైనామా భూములను క్రమబద్దీకరించడానికి తహసీల్దార్ ధృవీకరిస్తే రిజిస్టర్ కాని దస్తవేజులకు కూడా రిజిస్టర్డ్ డాక్యుమెంటుకున్న విలువ వస్తుందని అన్నారు. అలాగే కొత్తగా వచ్చిన భూభారతి చట్టంలో సాదాబైనామా భూములకు పరిష్కారమార్గాలు విశదీకరించారు.

## చరిత్రలో ఈ రోజు- సెప్టెంబర్ 25

- స్వాతంత్ర్యయోధుడుగా , తెలుగు నవలా సాహిత్య వైతాళికుడుగా విశేషమైన కీర్తి పొందిన ఉన్నవ లక్ష్మీనారాయణ మరణం – 1958
- ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) ఫౌండేషన్ డే – 1956
- రేమెళ్ళ అవధానులు (వేదాల కంప్యూటరీకరించిన శాస్త్రవేత్త) పుట్టినరోజు – 1948
- ప్రసిద్ధిచెందిన గుండె వ్యాధి నిపుణుడు భూపతిరాజు సోమరాజు పుట్టినరోజు – 1948
- దినదయాల్ ఉపాధ్యాయ హిందూ రాష్ట్ర సిద్ధాంతకర్త, రాష్ట్ర స్వయంసేవక్ సంఘ్ మాజీ అధ్యక్షుడు, జననం – 1916
- భారతియ సినిమా గాయకుడు, సంగీత దర్శకుడు, నటుడు ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం మరణం – 2020
- ప్రపంచ పాఠశాల పాల దినోత్సవం (సెప్టెంబర్ చివరి బుధవారం)

## పోటీ పరీక్షలన్నింటికీ సరిపోయేలా టి–సాట్ అవగాహన తరగతులు

జనరల్ స్టడీస్ ఫర్ ఆల్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్ శీర్షికన అన్ని పోటీ పరీక్షలకు సరిపోయేలా అవగాహన తరగతులను రూపొందించి టి–సాట్ ప్రసారం చేస్తున్న సంగతి తెలిసిందే. గతవారం క్లాసులలో ఫిజికల్ సైన్స్ సబ్జెక్టులో మెకానిక్స్, ఫ్లూయిడ్ మెకానిక్స్, గ్రావిటేషన్, నానో టెక్నాలజీ మొదలైన పాఠ్యాంశాలు ప్రసారమయ్యాయి. గవర్నెన్స్ లో భాగంగా వికేంద్రీకరణ అండ్ స్థానిక పాలన, ప్రభుత్వ విధానాల తయారీ, ఆచరణ, విధాన మూల్యాంకనం, సమాజిక పరిస్థితులు వంటి పాఠాలను నిపుణులు వివరించారు. ఇండియన్ జాగ్రఫీలో భారతదేశం – విస్తరణ, ఫిజియోగ్రఫిక్ డివిజన్స్ ఆఫ్ ఇండియా, రివర్స్, బారతదేశ శీతోష్ణస్థితి అంశాలను నిపుణులు బోధించారు. క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ లో భాగంగా అరిథమేటిక్ లో ఎలిగేషన్స్, యావరేజెస్, ఏజెస్, రేషియో ప్రొపోర్షన్ పాఠాలను సమగ్రంగా నిపుణులు విశదీకరించారు.




"మనకు చాలా విజ్ఞానం ఉందని గర్వించడం అంతటి అజ్ఞానం మరోటి లేదు" – ఫ్రాంక్లిన్


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

# GENERAL STUDIES

| |
|---|
| General Science - Physics - Mechanics (Part-3) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Indian Geography - Location & Physical Setting of India (భారతదేశం - విస్తీర్ణం) \| GS for All \| T-SAT |
| Governance (Public Administration)- వికేంద్రీకరణ & స్థానిక పాలన (Part-4)\| General Science for all CE |
| Quantitative Aptitude - Arithmetic: Alligations (మిశ్రమములు) (P-1) \| General Studies for All \| T-SAT |
| Governance (Public Administration)- వికేంద్రీకరణ & స్థానిక పాలన (Part-5)\| General Science for all CE |
| Quantitative Aptitude - Arithmetic: Alligations (మిశ్రమములు) (P-2) \| General Studies for All \| T-SAT |
| Physical Science - Fluid Mechanics (ప్రవాహి యాంత్రిక శాస్త్రం) (Part-1) \|\| GS for All CE \|\| T-SAT |
| Indian Geography - Physiographic Divisions Of India (భారతదేశం - నైసర్గిక స్వరూపం) \| GS for All \|TSAT |
| Physical Science - Fluid Mechanics (ప్రవాహి యాంత్రిక శాస్త్రం) (Part-2) \|\| GS for All CE \|\| T-SAT |
| Public Policy - ప్రభుత్వ విధానాల తయారీ, విధాన ప్రక్రియ \| General Science for all CE \| T-SAT |
| Physical Science - Gravitation (గురుత్వాకర్షణ) (Part-1) \|\| GS for All CE \|\| T-SAT |
| Public Policy - ప్రభుత్వ విధానం అమలు - ఆచరణ \| General Science for all CE \| T-SAT |
| Indian Geography- Indian Climate (భారతదేశ శీతోష్ణస్థితి) (Part-1) \|\| GS for ALL \|\| T-SAT |
| Quantitative Aptitude - Arithmetic - Averages (సరాసరి) (Part-1) \|\| GS For All Competitive Exams |
| Physical Science - Gravitation (గురుత్వాకర్షణ) (Part-2) \|\| GS for All CE \|\| T-SAT |
| Indian Geography- Indian Climate (భారతదేశ శీతోష్ణస్థితి) (Part-2) \|\| GS for ALL \|\| T-SAT |
| Quantitative Aptitude - Arithmetic - Ages (వయస్సులు) \| Gen. Studi. For All Competitive Exams \| T-SAT |
| Public Policy - విధాన మూల్యాంకనం - ఫీడ్ బ్యాక్ \| General Science for all CE \| T-SAT |
| General Science - Science & Technology - Nano Technology (సూక్ష్మ సాంకేతికత) \| GS for All CE \| T-SAT |
| Governance (Public Administration) - సామాజిక పరిస్థితులు \| GS for all CE \| T-SAT |
| Indian Geography- Indian Climate (భారతదేశ శీతోష్ణస్థితి) (Part-3) \|\| General Studies for All CE |
| Quantitative Aptitude - Arithmetic - Ratio Proportions (Part-1) \| General Studies For All CE \| T-SAT |


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్ గ్రూప్–డి పరీక్షలపై టి–సాట్ గైడెన్స్ క్లాసులు




రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్ ఆధ్వర్యంలో జరుగుతున్న గ్రూప్–డి పోస్టులకు నోటిఫికేషన్ విడుదలైన నాటి నుంచి టి–సాట్ శిక్షణా తరగతులను ప్రసారం చేస్తున్నది. నిపుణ, విద్య ఛానళ్ళలో ప్రసారం అవుతున్న ఈ కార్యక్రమాలలో గతవారం అంతర్జాతీయ సంబంధాలు, వెర్బల్ రీజనింగ్, ఇండియన్ ఎకానమీ, ఇండియన్ హిస్టరీ పాఠ్యాంశాలను నిపుణులు బోధించారు. అంతర్జాతీయ సంబంధాలలో వివిధ దేశాలలో మనకున్న సంబంధాలను, దేశాలు – రాజధానులు, కరెన్సీ మొదలైన అంశాలను వివరించారు. రీజనింగ్ లో సిరీస్ టెస్ట్, క్లాసిఫికేషన్, ఎంబెడెడ్ ఫిగర్ వంటి అంశాలను వివరించారు. ఇండియన్ ఎకానమీలో పేదరికం, జాతీయాదాయం, పరిశ్రమల రంగాలను వివరించారు. ఇండియన్ హిస్టారీలో శాసనోల్లంఘణ ఉద్యమం, సహాయనిరాకరణ, గాంధీ తొలి దశ ఉద్యమాలు, సుభాష్ చంద్రబోస్–ఆజాద్ హింద్ ఫౌజ్ పాఠాలను బోధించారు.

# RRB GROUP - D 2025

| |
|---|
| RRB Group - D \| International Relations - Brics \| T-SAT |
| RRB Group - D \| Verbal Reasoning - Missing Character \| T-SAT |
| RRB Group D - General Awareness - Indian Economy - Unemployement (నిరుద్యోగం) (Part-2) \| T-SAT |
| RRB Group D General Awareness - Indian History (Modern) - Gandeyayugam - Shasana Ollanghana Udyamam |
| RRB Group - D \| International Relations - SAARC \| T-SAT |
| RRB Group - D \| Reasoning (Non-Verbal) - Series Test (శ్రేణిపరీక్ష) \|\| T-SAT |
| RRB Group - D \| Indian Economy - Poverty (పేదరికం) \| T-SAT |
| RRB Group – D \| Indian History (Modern) - Sahaya Nirakarana Udyamam (సహాయ నిరాకరణ ఉద్యమం) \| T-SAT |
| RRB Group - D \| General Knowledge - International Organizations & Head Quarters \| T-SAT |
| RRB Group - D \| Verbal Reasoning - Analogy \| T-SAT |
| RRB Group D - General Awareness - National Income (Part-1) \| T-SAT |
| RRB Group D - General Awareness - Indian History (Modern)-Quit India Movement (క్విట్ ఇండియా ఉద్యమం) |
| RRB Group - D \| General Knowledge - Countries, Capitals & Currency \| T-SAT |
| RRB Group - D \| Reasoning (Non-Verbal) - Classification (భిన్న పరీక్ష) \|\| T-SAT |
| RRB Group D - General Awareness - National Income (Part-2) \| T-SAT |
| RRB Group D - General Awareness - Indian History (Modern) - 1923 నుండి 1947 మధ్య సంఘటనలు \| T-SAT |
| RRB Group - D \| General Knowledge - World Heritage Sites (Part-1) ప్రపంచ వారసత్వ కట్టడాలు \| T-SAT |
| RRB Group - D \| Reasoning (Non-Verbal) - Completion Of Figure (చిత్రాన్ని పూరించుట) \|\| T-SAT |
| RRB Group D - General Awareness - National Income (Part-3) \| T-SAT |

శిఖరాన్ని ఎక్కేప్పుడు ప్రతి అడుగూ జాగ్రత్తగానే వేయాలి, ఎందుకంటే ఒక తప్పటడుగు మనల్ని పాతాళానికి పడేయవచ్చు – చాణక్యుడు


All Rights Reserved. Copyrights @2019 by SoFTNET
Continuation...

| |
|---|
| RRB Group D - General Awareness - Indian History (Modern) - గాంధీ తొలిదశ ఉద్యమాలు \| T-SAT |
| RRB Group - D \| General Knowledge - World Heritage Sites (ప్రపంచ వారసత్వ కట్టడాలు) (Part-2) \| T-SAT |
| RRB Group D - General Awareness - National Income (Part-4) \| T-SAT |
| RRB Group - D \| Reasoning (Non-Verbal) - Embedded Figure (దాగివున్న చిత్రాన్ని గుర్తించడం) \|\| T-SAT |
| RRB Group D - General Awareness - Indian History (Modern) - గాంధేయ వాదం - గాంధీ జీవిత చరిత్ర \|T-SAT |

## చరిత్రలో ఈ రోజు సెప్టెంబర్ 26

- ప్రసిద్ధ తెలుగు రచయిత చిలకమర్తి లక్ష్మీనరసింహం జననం – 1867
- డాక్టర్ మన్మోహన్ సింగ్ (మాజీ ప్రధాని) పుట్టిన రోజు – 1932
- దేవ్ ఆనంద్ (బాలీవుడ్ నటుడు) జయంతి – 1923
- బెంగాలీ కవి, విద్యావేత్త, తత్త్వవేత్త, పారిశ్రామిక వేత్త, రచయిత, అనువాదకుడు మరియు సమాజ సేవకుడు ఈశ్వర్ చంద్ర విద్యాసాగర్ జననం – 1820
- దక్షిణాఫ్రికా మరియు ఆస్ట్రేలియా తరపున ఆడిన మాజీ క్రికెట్ క్రీడాకారుడు ఇయాన్ చాపెల్ జననం – 1943
- ప్రపంచ సముద్ర దినోత్సవం (సెప్టెంబర్ చివరి గురువారం)

### ఐబిపిఎస్: బ్యాంక్ క్లరికల్ పరీక్షలపై టి–సాట్ శిక్షణా పాఠాలు




ఐబిపిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న బ్యాంక్ ఉద్యోగాల కోసం టి–సాట్ పరీక్షలో వచ్చే ప్రశ్నల ఆధారంగా గైడెన్స్ క్లాసులను రూపొందించి ప్రసారం చేస్తున్న సంగతి తెలిసిందే. ఉద్యోగార్థుల ఆదరణకు నోచుకుంటున్న గతవారం ప్రసారాలను పరిశీలిద్దాం. ఇంగ్లీషులో ప్రావీణ్యం సంపాదించేలా యాక్టివ్ అండ్ పాసివ్ వాయిస్, సినానిమ్స్, వకాబ్యులరీ, కరెక్షన్స్ ఆఫ్ సెంటెన్సెస్, స్పాటింగ్ ఎర్రర్స్, ఇడియమ్స్ అండ్ ఫ్రేజెస్ మొదలైన పాఠాలను నిపుణులు వివరించారు. కంప్యూటర్ సైన్స్ లో ఎమ్ ఎస్ ఆఫీస్, పవర్ పాయింట్, బేసిక్స్ హార్డ్ వేర్ అండ్ సాఫ్ట్ వేర్, కంప్యూటర్ లాంగ్వేజెస్ – కంప్యూటింగ్, నెట్వర్క్స్ అండ్ కమ్యూనికేషన్ అంశాలపై నిపుణులు సమగ్ర విశ్లేషణ చేశారు.

## IBPS CRASH COURSE


| |
|---|
| IBPS Crash Course - General English - Active and Passive Voice (Part-2) \| T-SAT |
| IBPS Crash Course - General English - Vocabulary \| T-SAT |
| IBPS Crash Course - Computer Knowledge - Ms Office - Ms Power Point \| T-SAT |
| IBPS Crash Course - Computer Knowledge - Computer Aptitude - Computer Network\| T-SAT |
| IBPS Crash Course - Computer Knowledge - Basics of Hardware & Software \| T-SAT |

"విజేత అవ్వాలంటే ఎవరినో ఓడించాల్సిన అవసరం లేదు, ముందు మనల్ని మనం గెలవాలి" – గౌతమ బుద్ధుడు

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

| |
|---|
| IBPS Crash Course - General English - Synonyms & Antonyms \| T-SAT |
| IBPS Crash Course - General English - One Word Substitution \| T-SAT |
| IBPS Crash Course - General English - Correction of Sentences \| T-SAT |
| IBPS Crash Course - Computer Knowledge - Database Basics \| T-SAT |
| IBPS Crash Course - General English - Reading Comprehension \| T-SAT |
| IBPS Crash Course - Computer Knowledge - Computer Languages & Computing \| T-SAT |
| IBPS Crash Course - General English - Para - Jumbles \| T-SAT |
| IBPS Crash Course - General English - Spotting Errors \| T-SAT |
| IBPS Crash Course - History of Computers - History and Memory \| T-SAT |
| IBPS Crash Course - General English - Idioms and Phrases (Part-1) \| T-SAT |
| IBPS Crash Course - General English - Idioms and Phrases (Part-2) \| T-SAT |
| IBPS Crash Course - Computer Knowledge - Computer Hardware & Input, Output Devices \| T-SAT |
| IBPS Crash Course - General English - One Word Substitution (Part-1) \| T-SAT |
| IBPS Crash Course - General English - One Word Substitution (Part-2) \| T-SAT |

## కరెంట్ అఫైర్స్: ఆగస్టు 2025 – జాతీయ అంశాలు




మనదేశం సమైఖ్య దేశం, అంటే కేంద్రంగా ఒక ప్రభుత్వం పరిపాలన చేస్తూనే, రాష్ట్రాల పరంగా ఆయా ప్రభుత్వాలు సైతం ప్రజలకు స్వపరిపాలనను అందిస్తాయి. ఇలా మన దేశాన్ని మొత్తంగా చూపెడుతూ, ఆగస్టు మాసంలోని ముఖ్య సంఘటనలతో ప్రోది చేసిన కరెంట్ అఫైర్స్ కార్యక్రమమిది. వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొన్న నిర్ణయాలు, చేపట్టిన సంస్కరణల గురించి కూలంకషంగా ఇందులో చర్చించారు. వీటితో పాటు కొన్ని జాతీయ ప్రాముఖ్యత గలిగిన కేసుల్లో వివిధ రాష్ట్ర హైకోర్టులు, అలాగే దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పుల్ని ఇక్కడ తెలుసుకోవచ్చు. ఇక శాస్త్ర, సాంకేతిక ప్రగతిలో ప్రభుత్వంతో పాటు దేశంలో జరిగిన ముఖ్యమైన మార్పుల్ని ఇందులో తెలుసుకోవచ్చు. ఇక దేశంలో వెలువడిన అధికార, అనధికార ముఖ్య నివేదికల్ని ఇందులో చర్చించారు. బ్యాంకింగ్ రంగం మొదలు అంతరిక్ష రంగం వరకూ జరిగిన మార్పుల్ని ఇందులో చూడొచ్చు.

# CURRENT AFFAIRS

| |
|---|
| Current Affairs - National Issues (August - 2025) (Part-1) \| T-SAT |
| Current Affairs - National Issues (August - 2025) (Part-2) \| T-SAT |
| Current Affairs - National Issues (August - 2025) (Part-3) \| T-SAT |
| Current Affairs - National Issues (August - 2025) (Part-4) \| T-SAT |

"చీమను చూసి క్రమశిక్షణ, భూమిని చూసి ఓర్పు, చెట్టును చూసి ఎదుగుదలను, ఉపాధ్యాయుడిని చూసి సుగుణాలు నేర్చుకోవాలి" – సర్వేపల్లి రాధాకృష్ణన్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...


# ఔత్సాహిక నిరుద్యోగ యువత కోసం ఉద్యోగ సమాచారం

## ఉద్యోగాలు :

- నేషనల్ ఎడ్యుకేషన్ సొసైటీ ఫర్ ట్రైబల్ స్టూడెంట్స్ "ఏక లవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్" టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు
- పంజాబ్ అండ్ సింధ్ బ్యాంక్ లో క్రెడిట్ మేనేజర్, అగ్రికల్చర్ మేనేజర్ పోస్టులు
- బెంగళూరు – ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ లో టీచింగ్ అసిస్టెంట్ పోస్టులు
- ఘజియాబాద్ లోని సెంట్రల్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ లో డిప్లొమా ఇంజినీర్, టెక్నీషియన్ పోస్టులు
- చండీగఢ్ – పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ లో ప్రాజెక్ట్ రీసెర్చ్ సైంటిస్ట్, ప్రాజెక్ట్ నర్స్ తదితర పోస్టులు
- ఘజియాబాద్ లోని సెంట్రల్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ లో డిప్లొమా ఇంజినీర్, టెక్నీషియన్ పోస్టులు
- చండీగఢ్ – పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ లో ప్రాజెక్ట్ రీసెర్చ్ సైంటిస్ట్, ప్రాజెక్ట్ నర్స్ తదితర పోస్టులు
- ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఫిజియోథెరపిస్ట్ పోస్టులు
- బెంగళూరు – ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ లో ఇన్ స్ట్రక్టర్ పోస్టులు
- చెన్నై రైల్వే రిక్రూట్ మెంట్ సెల్ – సదరన్ రైల్వేలో లెవెల్–1,2,3,4,5 (స్పోర్ట్స్ కోటా) పోస్టులు
- నాగ్ పూర్ – నేషనల్ ఫైర్ సర్వీస్ కాలేజీలో డిప్యూటీ డైరెక్టర్, అసిస్టెంట్ డైరెక్టర్, సీనియర్ ఇన్ స్ట్రక్టర్ తదితర పోస్టులు
- తిరువంతపురం ఇస్రో – విక్రం సారాభాయి స్పేస్ సెంటర్ లో సైంటిస్ట్, ఇంజినీర్ పోస్టులు
- స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ లో డిల్లీ పోలీస్ సర్వీస్ కానిస్టేబుల్ (ఎగ్జిక్యూటివ్) పోస్టులు
- బామర్ లారీ అండ్ కంపెనీ లిమిటెడ్ లో సీనియర్ మేనేజర్, ఆఫీసర్ తదితర పోస్టులు
- ప్రభుత్వ సంస్థ ఎస్.జె.వి.ఎన్ లిమిటెడ్ లో అసిస్టెంట్, డ్రైవర్, టర్నర్, సర్వేయర్, ఫిట్టర్ తదితర పోస్టులు
- బెంగళూరు – భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ లో ట్రెయినీ ఇంజినీర్ పోస్టులు
- కెనరా బ్యాంక్ లో అప్రెంటిస్ పోస్టులు
- ఇండియన్ బ్యాంక్ లో స్పెషలిస్ట్ ఆఫీసర్ పోస్టులు
- సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఇన్ సిద్దాలో డొమైన్ ఎక్స్ పర్ట్, కన్సల్టెంట్, రీసెర్చ్ అసోసియేట్, ఫీల్డ్ అసిస్టెంట్ తదితర పోస్టులు
- ఆర్మొర్డ్ వెహికల్ నిగమ్ లిమిటెడ్ లో జూనియర్ మేనేజర్ పోస్టులు
- బెర్హంపూర్ – ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ లో అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టులు
- సీఎస్ఐఆర్–సెంటర్ ఫర్ సెల్యూలర్ అండ్ మాలిక్యులర్ బయాలజీలో ప్రాజెక్ట్ అసిస్టెంట్, ప్రాజెక్ట్ అసోసియేట్ తదితర పోస్టులు


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## ఆరోగ్యమిత్ర: పిల్లల్లో వచ్చే దంత వ్యాధులకు చికిత్సలు–నివారణ



ఆధునిక కాలంలో ఉన్న ఆరోగ్య అలవాట్ల కారణంగా చిన్న పిల్లల్లో దంత సమస్యలు రోజురోజుకు పెరుగుతున్నాయని సీనియర్ కన్సల్టెంట్ డెంటిస్ట్ డా. శ్రీనివాస్ నామినేని అన్నారు. టి–సాట్ నెట్వర్క్ నిర్వహించిన ఆరోగ్యమిత్ర ప్రత్యక్ష కార్యక్రమంలో పిల్లల్లో వచ్చే దంత వ్యాధులకు చికిత్సలు & నివారణ అనే అంశంపై డాక్టర్ మాట్లాడుతూ పిల్లల్లో దంత క్షయం రావడానికి గల కారణాలు వాటిని ఎలా గుర్తించాలో తెలియజేశారు. చిన్న పిల్లల్లో పాల దంతాలు ఏ వయస్సు నుండి మొదలవుతాయో తెలుపుతూ, బ్రష్ ఏ సమయంలో చేస్తే మంచిదో వివరించారు. పిల్లలు పాల, శాశ్వత దంతాల మధ్య తేడా వివరిస్తూ, పిల్లలకు ఎలాంటి దంత చికిత్సలు ఉంటాయి, తల్లిపాలు ఎంత మోతాదు అవసరమో తల్లిదండ్రులకు తెలిపారు. పిల్లల్లో ఎక్కువగా కనిపించే చిగుళ్ల, పళ్ళ సమస్యలను తల్లిదండ్రులు ఏ విధంగా గుర్తించాలో తెలియజేశారు.

## చరిత్రలో ఈ రోజు సెప్టెంబర్ 27

- ప్రపంచ పర్యాటక దినం
- మిహిర్ సేన్, డోవర్ నుండి కలైస్ వరకు ఇంగ్లీష్ ఛానల్ ఈత కొట్టిన మొదటి భారతీయుడు – 1958
- ప్రముఖ సంఘసంస్కర్త రాజా రామ్మోహన్ రాయ్ మరణం – 1833
- ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కరరెడ్డి మరణం – 2001
- భారతదేశ గ్రంథాలయ పితామహుడు, పద్మశ్రీ షియాలి రామామృత రంగనాధన్.మరణం – 1972
- తెలంగాణ ఉద్యమ నాయకులలో ప్రముఖుడైన కొండా లక్ష్మణ్ బాపూజీ జననం – 1915
- హిందూ ఆధ్యాత్మిక నేత మరియు బోధకురాలు మాతా అమృతానందమయి పుట్టినరోజు - 1953

## మనోమిత్ర: ఒత్తిడి నుండి విజయం వైపుకు?




ఒత్తిడిని అధిగమించేలా, నియంత్రణ చేసుకునేలా, మానసిక ఒత్తిడికి లోనుకాకుండా అభ్యసన అనేది ఉండాలని క్లినికల్ సైకాలజిస్ట్, డా. సి. వెంకట సుబ్బయ్య అన్నారు. మనోమిత్ర కార్యక్రమంలో ఒత్తిడి నుంచి విజయం వైపుకు? అనే అంశంపై జరిగిన కార్యక్రమంలో సైకాలజిస్ట్ మాట్లాడుతూ ప్రణాళిక ఊహించుకుని చేద్దామని అనుకున్నంత మాత్రాన విజయం తారసిల్లదని అన్నారు. ప్రతీ నిమిషము అర్థవంతంగా ప్రణాళిక వేసుకొని అలవరచుకుంటేనే విజయం వరిస్తుందని పేర్కొన్నారు. తల్లిదండ్రులు లేదా టీచర్స్ చెప్పడం కాకుండా విద్యార్థే తన అవగాహన ప్రకారం టైం టేబుల్ ని వేసుకోవాలని సూచించారు. మనోవిజ్ఞాన శాస్త్రం ప్రకారం SQ3R అంటే సర్వే, క్వశ్చన్, రీడ్, రిసైట్, రివ్యూ పద్ధతి ద్వారా విద్యా వార్షిక అధ్యయన ప్రణాళికను ప్రాథమిక దశలోనే తయారుచేసుకుని దానిని అనుసరించాలని తెలియజేశారు. దీని వలన మనకు చిత్తశుద్ధి అలవడుతుందని అన్నారు.



All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

## రైతుమిత్ర: యాసంగి పంటల్లో విత్తన శుద్ధి పద్ధతులు – సూచనలు



యాసంగి పంటలలో విత్తన శుద్ధి చేసే పద్ధతులు, విత్తనాల ఎంపిక గురించి ఈ వారం రైతుమిత్ర కార్యక్రమంలో వ్యవసాయ నిపుణులు డా. యం. శంకర్ తెలియజేశారు. తెలంగాణలో వరి, మొక్కజొన్న, జొన్న, పెసర, వేరుశనగ, పొద్దుతిరుగుడు, ఆముదం పంటలను అధిక విస్తీర్ణంలో సాగు చేస్తున్నారని తెలిపారు. వరిలో తడి, పొడి పద్ధతిలో, ప్రత్తి, చెరకు, టమాటో, అపరాలు, నూనె గింజల పంటలలో విత్తన శుద్ధి పద్ధతులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు సలహాలు, సూచనలు అందించారు. అదే విధంగా విత్తనశుద్ధి చేయకుండా విత్తినప్పుడు జరిగే నష్టాలను వివరిస్తూ, నాణ్యమైన రసాయన మందులతో విత్తన శుద్ధి చేయడం ద్వారా అధిక దిగుబడి, లాభం పొందవచ్చన్నారు.

## చరిత్రలో ఈ రోజు- సెప్టెంబర్ 28

- ప్రఖ్యాతిగాంచిన హిందీ సినిమారంగ నేపథ్యగాయని, నటి లతా మంగేష్కర్ పుట్టినరోజు – 1929
- ఆధునిక తెలుగు కవుల్లో ప్రముఖ స్థానం పొందిన కవి గుర్రం జాషువా జననం – 1895
- నటుడు, నిర్మాత మరియు దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత పైడి జైరాజ్ జననం – 1909
- అంతర్జాతీయ సురక్షిత గర్భస్రావం దినం
- ప్రపంచ రాబిస్ డే
- ప్రముఖ ఫ్రెంచి జీవ శాస్త్రవేత్త లూయీ పాశ్చర్ మరణం – 1895
- గన్నర్స్ డే
- బ్రిటన్ జాతీయ గీతం 'గాడ్ సేవ్ ది కింగ్' మొదటిసారిగా పాడిన రోజు – 1745
- భారతదేశపు ప్రముఖ షూటింగ్ క్రీడాకారుడు అభినవ్ బింద్రా పుట్టినరోజు, (10 మీటర్ల ఎయిర్ రైఫిల్ ఈవెంట్‌లో మాజీ ప్రపంచ, ఒలింపిక్ ఛాంపియన్) – 1982
- తెలుగు చిత్ర దర్శకుడు పూరిజగన్నాధ పుట్టినరోజు – 1966
- స్వాతంత్ర్య సమర యోధుడు, ప్రఖ్యాత ఉద్యమకారుడు సర్దార్ భగత్ సింగ్ జననం - 1907

“ధైర్యవంతుడు అంటే భయం తెలియని వాడు కాదు, దాన్ని జయించిన వాడు” –నెల్సన్ మండేలా

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

Continuation...

# T-SAT NETWORK

## NEXT WEEK PROGRAMMES

## వచ్చే వారం ప్రత్యేక, ప్రత్యక్ష కార్యక్రమాలు

ప్రత్యక్ష ప్రసారాలు: నిపుణ లో

ప్రత్యక్ష ప్రసారాలు: విద్య లో

సెప్టెంబర్ 29th

Rythumithra

04:00PM – 05:00PM

అక్టోబర్ 01st

Saagu Chattalu

04:00PM – 05:00PM

అక్టోబర్ 03rd

Aarogya Mithra

04:00PM – 05:00PM

అక్టోబర్ 04th

Vyavasayam

04:00PM – 05:00PM

అక్టోబర్ 05th

Spoorthy

11:00AM – 12:00PM





All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

| ప్రత్యేక ప్రసారాలు: నిపుణ | ప్రత్యేక ప్రసారాలు: విద్య |
|---|---|
| సెప్టెంబర్ 30th Horticulture 04:00PM – 05:00PM<br>సెప్టెంబర్ 29 నుంచి అక్టోబర్ 05 వరకు VYAVASAYAM SPECIAL<br>05:00AM – 06:00AM<br>సెప్టెంబర్ 29 నుంచి అక్టోబర్ 05 వరకు<br>GS FOR ALL COMPETITIVE EXAMS<br>12:00PM – 01:00PM 03:00PM – 04:00PM<br>సెప్టెంబర్ 29 నుంచి అక్టోబర్ 05 వరకు CURRENT AFFAIRS<br>01:30PM – 02:00PM<br>సెప్టెంబర్ 29 నుంచి అక్టోబర్ 05 వరకు DR. BRAOU<br>02:00PM – 03:00PM<br>అక్టోబర్ 02nd MANO MITHRA 04:00PM – 05:00PM<br>సెప్టెంబర్ 29 నుంచి అక్టోబర్ 05 వరకు RRB GROUP-D<br>05:00PM – 05:30PM 05:30PM – 06:00PM<br>06:00PM – 06:30PM 06:30PM – 07:00PM<br>సెప్టెంబర్ 29 నుంచి అక్టోబర్ 05 వరకు IBPS<br>07:00PM – 07:30PM 07:30PM – 08:00PM<br>08:00PM – 09:00PM | సెప్టెంబర్ 29 నుంచి అక్టోబర్ 05 వరకు RRB GROUP-D<br>05:00AM – 05:30AM 05:30AM – 06:00AM<br>06:00AM – 06:30AM 06:30AM – 07:00AM<br>సెప్టెంబర్ 29 నుంచి అక్టోబర్ 05 వరకు IBPS<br>07:00AM – 07:30AM 07:00AM – 08:00AM<br>08:00AM – 09:00AM<br>సెప్టెంబర్ 29 నుంచి అక్టోబర్ 05 వరకు SIET<br>10:00AM - 10:30AM 10:30AM - 11:00AM<br>12:30PM - 01:00PM 01:55PM - 02:25PM<br>02:40PM - 03:10PM 03:35PM - 04:05PM<br>04:10PM - 04:40PM<br>సెప్టెంబర్ 29 నుంచి అక్టోబర్ 05 వరకు NMMS<br>11:00AM - 11:30AM 11:30AM - 12:00PM<br>అక్టోబర్ 05th AAROGYAMITHRA 11:00AM - 12:00PM<br>అక్టోబర్ 05th MANOMITHRA 12:00PM – 01:00PM<br>సెప్టెంబర్ 29 నుంచి అక్టోబర్ 05 వరకు DR. BROAU<br>01:00PM – 01:55PM<br>సెప్టెంబర్ 29 నుంచి అక్టోబర్ 05 వరకు CURRENT AFFAIRS<br>03:10PM – 03:35PM<br>సెప్టెంబర్ 29 నుంచి అక్టోబర్ 05 వరకు<br>GS FOR ALL COMPETITIVE EXAMS<br>05:00PM - 05:30PM 05:30PM - 06:00PM<br>09:00PM - 09:30PM 09:30PM - 10:00PM<br>సెప్టెంబర్ 29th Spoorthy<br>05:00PM – 06:00PM |

T-SAT టైమ్స్

Editorial Team

Bodanapally Venugopal Reddy, CEO T-SAT

Sadiq Pasha, Executive Director; P. Linga Reddy, General Manager; M. Narsinga Rao, Manager-Graphics/Animation;

B. Suryanarayana; Dr. N. Bhupal Reddy; Gangadi Sudheer ; M.V. Sowjanya; K. Raghavender Reddy

Watch Live
YouTube Subscribe https://www.youtube.com/tsatnetwork
LIKE US ON facebook https://www.facebook.com/tsatnetwork
Follow us on X https://www.x.com/tsatnetwork
SUBSCRIBE NOW
GET IT ON Google Play
DOWNLOAD ON THE App Store



All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET